# సందడి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

**పులివెందుల, మార్చి 22, ప్రభాతవార్త :**



పులివెందులలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉల్లిమెల్ల లేక్ ఫ్రంట్ వద్ద రంజాన్ పండుగను పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సురేష్ బాబు శిక్షణలోని విద్యార్థులు వివిధ నృత్య ప్రదర్శనలతో సందడి సృష్టించారు. కార్యక్రమం ప్రారంభం నుంచే చిన్నారుల ఉత్సాహభరిత ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. నమో నమశ్శివాయ" భక్తి నృత్యం, ఆయుధపూజ" సినీ నృత్యం, "గాజులు తెచ్చి మామయ్య" జానపద నృత్యం, మిక్సింగ్ సాంగ్స్, వైరల్ వయ్యారి" వంటి పాటలపై చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ప్రతిభకు ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో ప్రోత్సాహం అందించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి, పిల్లలు, పెద్దలు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమాన్ని శిల్పారామం పరిపాలన అధికారి టి. విశ్వనాథ్ రెడ్డి, సూపర్వైజర్ వరప్రసాద్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పర్యవేక్షించారు.


వైఎస్ఆర్ కడప వార్త



తెలుగు జాతీయ దినపత్రిక

సోమవారం 23 మార్చి 2026


# ట్రాన్స్‌పోర్ట్ పార్సెల్ సర్వీసెస్‌లో విస్తృత తనిఖీలు

**మైదుకూరు మార్చి 22, ప్రభాతవార్త:**

ఆపరేషన్ వజ్రపహార్ లో భాగంగా మైదుకూరు పట్టణంలో గంజాయి రవాణాను నిషేధించాలనే ఉద్దేశంతో అన్ని ట్రాన్స్ పోర్ట్ మరియు పార్సెల్ సర్వీసెస్ లో విస్తృత తనిఖీలు నిర్వహించి అక్కడ ఉన్న యజమానులకు గంజాయి రవాణా ఇతర సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, ఒకవేళ ఏమైనా పార్సల్ అనుమానంగా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అర్బన్ ఇన్స్పెక్టర్ కె.రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకట రమణ మరియు పోలీసులు అధికారులు పాల్గొన్నారు.





### గ్రామ సచివాలయం ప్రారంభానికి

# రాజకీయ గ్రహణం

## భవనం ఉన్నా ...అద్దె ఇంట్లో సచివాలయం

## పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసినా మోక్షం ఏది?

**రాజంపేట, మార్చి 22 ప్రభాతవార్త**

అభివృద్ధిలోనూ రాజకీయం. ప్రారంభంలోనూ రాజకీయం. అధికారులకు కూడా రాజకీయ గ్రహణమే పట్టింది. లేదంటే ఏంటి. జిల్లాలోని అతిపెద్ద గ్రామపంచాయతీలో ఒకటైన నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె సచివాలయం పూర్తయి ఐదేళ్ల కావస్తున్న పిజిఆర్ఎస్లో ఫిర్యాదు చేసినా ప్రారంభించకపోవడానికి కారణాలు ఏమిటి? ప్రారంభోత్సవానికి రాజకీయమేనా అంటున్నారు స్థానికులు. జగన్ హయాంలో నాడు నేడు పథకం కింద నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించాలని తల పెట్టారు. అయితే ఇక్కడి అప్పటి ప్రజాప్రతినిధుల నియంతృత్వ ధోరణి మూలంగా బాగా ఉన్న కార్యాలయం పగలగొట్టి సచివాలయం నిర్మాణం చేపట్టారు. 40 లక్షలవ్యయంతో ఈ పనులు చేశారు. పనులు చాలా వేగంగా చేశారు. చివర్లో కేవలం ఐదు శాతం కూడా కాదు ఇంకా తక్కువ పనులు మాత్రమే పెండింగ్ పెట్టారు. చేసిన పనులకు బిల్లులు కూడా చేసుకున్నారు. భవనం పనులు ప్రారంభించేందుకు అధికారులు ప్రయత్నించలేదు. అది కూడా రాజకీయంతోనే. అటు జిల్లా పంచాయతీ అధికారి కూడా సచివాలయం పూర్తయినా ఎందుకు ప్రారంభించలేదని ఏనాడు అధికారులపై చర్యలు చేపట్లేదు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు వారి రూటే వేరు. ఎందుకంటే రాజకీయ నేతలు ఒక చేతితో చెప్తే రెండు చేతులతో చేసే వ్యవహార శైలి. ఇక అధికార పార్టీ నేతలు కూడా వైసిపి హాయంలో జరిగిన పనులకు తాము ఎందుకు ప్రారంభం చేయాలని యోచించేట్టు ఉన్నారు. అందుకే వారు పట్టించుకోలేదు. ఫలితంగా గ్రామపంచాయతీకి గత ఐదేళ్లుగా 10 లక్షల రూపాయల నిధులు అనవసరంగా అద్దె చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ సిబ్బంది, అధికారులు కూడా చాలిచాలని అద్దె కార్యాలయంలో ఇబ్బంది పడుతున్నారు. స్వయంగా స్థానిక ఉన్నత అధికారులకు పిజిఆర్ఎస్లో ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని నాగిరెడ్డి పల్లె గ్రామ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి ఎక్కడా లేదని విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికార యంత్రాంగం ఇకనైనా దిష్టిబొమ్మలా మారిన నాగిరెడ్డిపల్లె సచివాలయం భవనం ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



పూర్తయిన నాగిరెడ్డి పల్లె సచివాలయం

# మీ కోసం సేవలను వినియోగించుకోండి

**కడప, మార్చి 22 ప్రభాతవార్త:**

ఈ నెల 23 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 23 వతేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు.సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్స్అప్‌లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్‌కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు. డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# పన్నులు చెల్లించి, అభివృద్ధికి పాటుపడాలి

## జిల్లా పంచాయతీ అధికారి వెంకట సుబ్బయ్య

**వేంపల్లె మార్చి 22 ప్రభాతవార్త**



ఇంటి, కుళాయి పన్నులు చెల్లించి, పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకట సుబ్బయ్య కోరారు. ఆదివారం స్థానిక ఇఓ నాగభూషణం రెడ్డితో కలిసి పన్నులు వసూల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆయా పంచాయతీలకు రూ.9 కోట్లు పన్ను వసూళ్లు పెండింగ్ ఉన్నాయన్నారు. ఈ నెలాఖరికీ వీటిని పూర్తి చేసేందుకు లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు. ఆదివారం సెలవు ఉన్న పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలనే వేంపల్లెకు వచ్చినట్లు వెల్లడించారు. వేంపల్లె పంచాయతీకీ సంబంధించి రూ. 4.10 కోట్లు పన్నులు వసూలు చేయాల్సి ఉండగా, రూ. 1.10 కోటి మాత్రమే వసూల్ అయిందన్నారు. అలాగే వేసవి దృష్ట్యా త్రాగునీరు సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఆయా సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఇఓ నాగభూషణం రెడ్డిని ఆదేశించారు. పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహించిన మేస్త్రీని సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్

## మైనర్ల వాహనాల సీజ్, కౌన్సెలింగ్

## హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, ట్రిపుల్‌రైడింగ్‌పై హెచ్చరికలు



వాహనాలు తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ సీఐ

**పులివెందుల, మార్చి 22 , ప్రభాతవార్త :**

కడప జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ సూచనలతో, డీఎస్పీ మురళి మార్గదర్శకత్వంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శాంతిలాల్ తన సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మైనర్లు నడుపుతున్న వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. అనంతరం వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి, చిన్న వయసులో వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు వివరించారు. అదేవిధంగా, మైనర్లకు వాహనాలు ఇచ్చే సంరక్షకులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వాహన యజమానులు మరియు తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, రాష్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతన మోటార్ వెహికల్ చట్టం ప్రకారం జరిమానాలు మరియు ఇతర శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ ద్వారా పట్టణంలో ట్రాఫిక్ క్రమశిక్షణ పెంపొందించడమే లక్ష్యమని పోలీసులు పేర్కొన్నారు.

# అకాల వర్షం బీభత్సం

## నేలకొరిగిన అరటి తోటలు, కన్నీరు మున్నీరవుతున్న రైతులు





**పోరుమామిళ్ల/కాశినాయన మార్చ్ 22 ప్రభాతవార్త .**

రాత్రనకా పగలనకా రక్తాన్ని చెమట మార్చి ఆరుగాలం కష్టించి సాగుచేసిన అరటిపంటలు తీరా చేతి కొచ్చే సమయంలో అకాలవర్షాలు, గాలివానకు నేలపాలు కావడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. కాశినాయన, బ్రహ్మంగారిమఠం మండలాల్లోని అమగంపల్లి, ముడుమాల గ్రామ పంచాయతీల్లో అరటిపంట సాగు చేశారు. ఈ సాగుకు ఎకరానికి లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారు, పంట కోతకు వచ్చే సమయంలో ప్రకృతి ప్రకోపానికి అంతా నాశనమైందని రైతులు శ్రీరాములు, దేవరాజు, కల్పన కన్నీటి పర్యంతమయ్యారు. అకాల వర్షం వల్లఅరటి చెట్లువిరిగి పోయి, కాయలన్నీ నెలపాలై కోలు కోలేని విధంగా నష్టం వాటిల్లిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. "కష్టపడి పెంచిన పంట కళ్లముందేనేలపా లవ్వడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయిలో నష్టపరిహారాన్ని అంచనా వేసి, బాధితులను ఆదుకోవాలిని పలువురు కోరుతున్నారు.

# అరటి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

## పంట నష్ట పరిహారం త్వరగా అందేలా చర్యలు.. టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు

**రాజంపేట, మార్చి 22 ప్రభాతవార్త**

అకాల వర్షం, ఎదురుగాలుల ధాటికి పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. దెబ్బతిన్న అరటి తోటలో ఆదివారం ఆయన పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులతో మాట్లాడారు. రాజంపేట మండలంలో ఈనెల 18వ తేదీన కురిసిన అకాల వర్షాలకు పంట నష్టం వాటిల్లింది.హస్తవరం, చెర్లోపల్లి, పెదకారం పల్లి గ్రామాల్లో అరటి తోటలు నేలకోరగాయన్నారు. హస్తవరం చెర్లోపల్లికి చెందిన కీర్తిపాటి శివమ్మకు సాగు చేసిన సుమారు మూడు ఎకరాల అరటి తోట పూర్తిగా ధ్వంసమైంది. పెదకారంపల్లిరామ సుబ్బమ్మకు చెందిన ఒకటిన్నర ఎకరా అరటి పంట నేలకొరిగిందన్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం, ఈ అకాల వర్షం వల్ల రైతులకు సుమారు 12 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అక్కడి నుంచి జగన్మోహన్ రాజు ఉద్యానవన శాఖ అధికారులతో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో నష్టాన్ని త్వరగా అంచనా వేసి, బాధిత రైతులకు ప్రభుత్వం నుండి తగిన నష్టపరిహారం అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కష్టాల్లో ఉన్న రైతులకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని చమర్తి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఇడిమడకల కుమార్, ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, స్థానిక పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



జగన్మోహన్ రాజుకు వివరిస్తున్న రైతులు

# గిరిజన సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

## ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు పి వెంకటప్ప



**కడప, మార్చి 22 ప్రభాతవార్త:**

గిరిజనుల సంక్షేమం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యులు వెంకటప్ప స్పష్టం చేశారు చేశారు. ఆదివారం కడప బాలాజీ నగర్ లోని యూటీఎఫ్ భవన్లో గిరిజన అభివృద్ధి సంఘం ఆత్మీయ సదస్సు సంఘం గౌరవ సలహాదారు కేంద్రీ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు వెంకటప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు వెంకటప్ప మాట్లాడుతూ గిరిజన కుటుంబాలకు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఇంటి స్థలాలు నివాస గృహాలు లేనివారికి ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. గిరిజన విద్యార్థుల కోసం గిరిజన గురుకుల పాఠశాలలు, విద్యా, వైద్యం, మౌలిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగిన ఏపీ ఎస్టి కమిషన్ అండగా ఉంటుందన్నారు. గిరిజనలు సమాజంలో గౌరవంగా హుందాగా రాజకీయంగా ఎదగాలని కోరుతూ మైదాన ప్రాంతాలలో గిరిజనుల కోసం అటవీ హక్కు చట్టం ద్వారా ఆర్ ఓ ఆర్ పట్టాలు మరియు పందుల పెంపకం కోసం సబ్సిడీ లోన్లు ఇతరత్రా మౌలిక వసతుల సదుపాయాల కోసం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కట్టుబడి ఉందన్నారు. కడప జిల్లాలో ఉన్న ప్రతి గిరిజనుడి సమస్యను పరిష్కరిస్తానని కోరుతూ గిరిజనుల సమస్య పట్ల వారి అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఈ రాష్ట్ర సలహాదారు కేద్రి సుధాకర్ మాట్లాడుతూ ఎస్టీలకు సంబంధించిన అసైన్డ్ భూములు కబ్జాలకు గురవుతున్నాయని జిల్లాలో అడవుల నుంచి వెదురు బొంగులు తీసుకొచ్చేటప్పుడు ఫారెస్ట్ అధికారులు చాలా ఇబ్బంది పెడుతున్నారని మరియు, పందుల పెంపకం దారులకు సరైన మౌలిక వసతులు కల్పించాలని భూములు బోర్లు త్రాగునీరు ఇతరత్రా మౌలిక వసతుల సదుపాయాలు కల్పించాలని కోరారు. జిల్లాలు ప్రధానంగా ఎస్టీ ఎరుకుల కులస్తులు చాలా వెనుకబడి ఉన్నారని వారికి విద్య వైద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని పరిశ్రమల శాఖ నుంచి సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని వారు కోరారు. కడప తారకరామ నగర్ లో రాములు గుడి అభివృద్ధి చేయాలని, అంగన్వాడి కేంద్రం కావాలని సీకే దిన్నె మండలంలోని గిరిజనులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వినతి పత్రాలను అందించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు శ్రావణ్ కుమార్, శ్రీనివాసులు,, హరి, తదితర నాయకులు పాల్గొన్నారు.

### నీరు లేక జీవితం లేదు

# ప్రతి నీటి బొట్టు ఒడిసి పట్టు


**మైదుకూరు, మార్చి 22, ప్రభాతవార్త:**

ఐక్యరాజ్యసమితి తీర్మానం మేరకు ప్రతి సంవత్సరం మార్చి 22వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే జలదినోత్సవ కార్యక్రమాన్ని రైతు సేవా సమితి మైదుకూరు పట్టణ సమితి ఆధ్వర్యంలో పొద్దుటూరు రోడ్డులోని కేసీ కెనాల్ కాల్వ ఆవరణంలో నిర్వహించుకోవడం జరిగింది. రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ మాట్లాడుతూ ప్రతి మనిషి రోజుకి 30 నుంచి 40 లీటర్ల నీటీ అవసరం ఉందని ఇప్పుడు ప్రపంచంలో ఉన్నటువంటి పకృతి వైపరీత్యాలు, అధిక వర్షాలు, కరువుల దృష్ట్యా మానవుడికి అందుబాటులో ఉన్న ప్రతి నీటిబొట్టును జాగ్రత్త పరచుకోకపోతే భవిష్యత్తులో మానవునికి నీటి కొరత ఏర్పడే అవసరం ఉందని కావున ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామ్మోహన్, గుర్రప్ప, చెంద్రాయుడు, రాయుడు, ప్రజా సంఘాల నాయకులు, సమరసత సుబ్రహ్మణ్యం, మిద్దె. వెంకటరమణ, పుల్లయ్య, సోమశేఖరయ్య, వాగ్దాడం శంకర్, సతీష్, సైమన్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు డెంగ్యూ నివారణపై అవగాహన

**పులివెందుల, మార్చి 22, ప్రభాత వార్త :**



విద్యార్థులకు డెంగ్యూ నివారణ పై వివరిస్తున్న సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య

పులివెందులలోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహం1ను మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డెంగ్యూ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.దోమలు పెరగకుండా నీటి నిల్వలను పూర్తిగా నివారిం చాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. గదుల్లో ఉపయోగించే వాటర్ బాటిళ్లు, మగ్గులు, పాత డబ్బాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. అలాగే ఎయిర్ కూలర్లలోని నీటిని తరచూ మార్చుతూ, వాడనప్పుడు పూర్తిగా ఎండబెట్టాలని చెప్పారు. హాస్టల్ బాల్కనీల్లో ఉన్న పూల కుండీల కింద నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వ్యక్తిగత రక్షణలో భాగంగా పూర్తి చేతుల దుస్తులు ధరించడం, నిద్రించే సమయంలో దోమతెరలు వాడడం, దోమల నివారణ కాయిల్స్ లేదా రిపెల్లెంట్లు ఉపయోగించడం అవసరమ ని పేర్కొన్నారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాప్తికి కారణమ య్యే ఏడిస్ దోమలు పగటిపూట కుడతాయని హెచ్చరించారు. చెత్తాచెదారం, ప్లాస్టిక్ కప్పులు, ఖాళీ కొబ్బరి బొండాలు వంటి వాటిని ఎక్కడ పడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారానికి ఒకరోజు"డ్రై డే" పాటిస్తూ హాస్టల్ గదులను శుభ్రపరచాలని చెప్పారు.అలాగే ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, హఠాత్తుగా జ్వరం, కీళ్ల నొప్పులు లేదా ఇతర లక్షణాలు కనిపిస్తే వెంటనే వార్డెన్‌కు సమాచారం ఇచ్చి వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. రోజంతా తగినంత నీరు, పండ్లరసాలు తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుంద ని తెలిపారు.జ్వరం వచ్చిన ప్పుడు స్వయంగా మెడికల్ షాపుల్లో దొరికే పెయిన్ కిల్లర్స్ వాడకూడదని, ఇది డెంగ్యూ తీవ్రతను పెంచే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సంక్షేమ అధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

### అక్రమ గ్యాస్ సిలిండర్ల నిల్వపై దాడులు

# 12 సిలిండర్లు స్వాధీనం

**బద్వేలు, మార్చి 22, ప్రభాతవార్త**

బద్వేల్ మునిసిపాలిటీ పరిధిలో అక్రమంగా గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉంచుతున్నారన్న సమాచారంతో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆదివారం దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, ఫుడ్ ఇన్స్పెక్టర్ గీత ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. పోరుమామిళ్ల రోడ్డులోని మెయిన్ బజార్ ప్రాంతంలో ఉన్న ఓ వ్యక్తి నివాసంలో 10 గ్యాస్

4వ పేజీలో

# కుల మతాలకు అతీతంగా నిర్వహించుకునే పండగ ఈద్ మిలాప్

**ప్రొద్దుటూరు అర్బన్,మార్చ్ 22, ప్రభాత వార్త:**

ప్రొద్దుటూరు జమాతే ఇస్లామీ హింద్ ఆంధ్రప్రదేశ్ మీడియా సెక్రెటరి అక్బర్ బాష ఆదివారం స్థానిక ఇంటర్నేషనల్ పంక్షన్ హాల్ లో ఈద్ మిలాప్ కార్యక్రమం ప్రొద్దుటూరు జమా అతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన, పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఫిత్రా తప్పనిసరి అన్నారు. రంజాన్ తర్వాత రోజు కుల మతాలకతీతంగా నిర్వహించుకునే పండుగ ఈద్ మిలాప్ అని, మతాలు వేరైనా మనుష్యులంతా ఒకటే అని, ప్రతి ఒక్కరూ ఇతరులతో ప్రేమగా జీవించే విధానం అలవరచుకోవాలని సూచించారు. ఉపవాసం అంటే దేవునికి దగ్గరగా వుండి పూజించాలని తెలిపారు. అన్ని మతాల సారం ఒకటే నీతిగా బ్రతకడం అన్నారు. భగవంతుడు ఒకడే అన్నారు. పూర్వజన్మ పాప పుణ్యాల ఫలితమే ఈ జీవితం అని గుర్తించాలని సూచించారు. ఆధ్యాత్మిక మార్గంలో క్రమశిక్షణతో దేవుని పూజించడమే ఉపవాస పరమాత్మం అని వివరించారు. ప్రతి ఒక్కరూ ఇతర మతాలను ధర్మాలను గౌరవించి, సమాజం పటిష్టంగా వుండేలా చూడాలన్నారు. పండుగ అంటే ప్రజలంతా కలిసి సంతోషంగా నిర్వహించుకోవడమని తెలిపారు. దేవుడు వున్నాడు ఆయన ఒక్కడే ఆయనను పూజించడంలో బేదాభిప్రాయాలు వున్నాయి అయినా తామంతా పరస్పరం సోదరులుగా జీవించాలని వివరించారు. మరుజన్మ వుందని, ఖురాన్ ప్రకారం పరలోకంలో వుంటుందని, ఇక్కడ అందరికీ సమాన హక్కులు లేవు కానీ పరలోకంలో సమాన హక్కులు న్యాయం వుంటాయని తెలిపారు. అల్లాహ్ అంటే ముస్లింల దేవుడు అని చాలామంది భావన కేవలం అది అపోహ అని, అల్లా అంటే సృష్టికర్త అన్నారు. మస్జిద్ లో చాలా మంది విగ్రహాలు వుంటాయనుకుంటారని, కానీ అక్కడ స్టేజీ వుంటుందని, అక్కడ గ్రీన్ క్లాత్ ఏర్పాటు చేస్తారని వివరించారు. ప్రతి ఒక్కరికీ ఈ అవగాహన కోసమే జమాతే ఇస్లామీ హింద్ దేశ వ్యాప్తంగా మస్జిద్ దర్శన కార్యక్రమం ఏర్పాటు చేసిందని తెలిపారు. దేవుడు సర్వాంతర్యామి అని, దేవుడు ఒక్కడే అని, ఆయన అవ్యక్త రూపుడని వివరించారు. నమాజ్ నిర్ణీత సమయంలో ఎక్కడైనా చేయవచ్చు. మనిషిలో దైవ భావన వుండాలనేదే దీని లక్ష్యమన్నారు. అల్లాహ్ అక్బర్ అంటే దేవుడు గొప్ప వాడని, సృష్టికర్త గొప్పవాడని, ఈ జన్మ, జీవితం, ఆరోగ్యం అన్నీ దేవుడే ఇచ్చాడని అర్థం అని వివరించారు. ఖురాన్ ముస్లిం ల కోసం మాత్రమే కాదు ప్రజలందరికీ చెందిన గ్రంథమని తెలిపారు. దేవుడు తన ఆరాధన కోసమే ఈ మానవులను సృష్టించాడు. ముస్లిం సోదరులు బైబిల్ చదవకపోయినా మరియా క్రీస్తు ను నమ్ముతారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న అర్చకులు దత్త కిరణ్ శర్మ మాట్లాడుతూ పురాణాలు అందరూ సోదర భావంతో, భక్తి మార్గంలో జీవించాలని సూచించాయని వివరించారు. అదేవిధంగా పాస్టర్ రెవరెండ్ వరకుమార్ మాట్లాడుతూ బైబిల్ ప్రకారం జీసస్ కూడా అందరితో ప్రేమ, దయ, కరుణ కలిగి వుండాలని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో జమా అతే ఇస్లామీ హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. ఎస్. మోహిద్దీన్, రాష్ట్ర సలహా మండలి సభ్యులు అబ్దుల్ సుభాన్, ప్రొద్దుటూరు కమిటీ సభ్యులు షరీఫ్, హుస్సేన్ బాష, సలీం, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




# చిటికెలో బిస్కెట్లు ..



**బిస్కెట్లలో బోలెడన్ని రకాలుంటాయి కదూ!** తమ తమ ఇష్టాలను బట్టి నచ్చేవి కొనుక్కుంటారు. అంతే తప్ప బిస్కెట్లు మన తయారు చేసుకోవడం కొంచెం తక్కువ. కానేఈ గోధుమపిండితో చేసే డైజెస్టివ్ బిస్కెట్లు చాలా సులువుగా ఇంట్లోనే చేసుకోవచ్చు. దీని కోసం స్వచ్ఛమైన గోధుమపిండి అరకిలో, పలు, పంచదార, రవ్వ, ఎండు కొబ్బరి ఒక్కోటీ కప్పు చొప్పున, సోంపు ఒకటిన్నర స్పూన్, నెయ్యి 3 టేబుల్ స్పూన్లు తీసుకోవాలి. ఒక పాత్రలో ఈ పదార్థాలు అన్నిటినీ వేసి బాగా కలపాలి. మెత్తటి ఈ పిండితో కొంచెం మందమైన రొట్టెలు చేయాలి. దాని ఈద గ్లాసు లేదా మూతతో నొక్కి గుండ్రటి ఆకృతులు వచ్చేలా కట్ చేయాలి. వాటి మీద ఫోర్క్‌తో గుచ్చి, రంధ్రాలు చేయాలి అన్నీ పూర్తయ్యాక. కాగుతున్న నూనెలో వేయించుకంఉటే సరి. కరకరలాడే బిస్కెట్లు తయారైపోతాయి. ఇవెంతో రుచీ, ఆరోగ్యం కూడా. నిచ్చతే మీరూ చేసి చూడండి. పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టంగా తింటారు. ఇవి చాయ్‌లోకి మరింత బాగుంటాయి.

## ప్రసాద్ మెమోరియల్

# క్రికెట్ టోర్నమెంట్ విజేత మనేవారిపల్లె జట్టు

రామసముద్రం మార్చి 22 ప్రభాతవార్త



రామసముద్రం మండలం పెద్ద కురప్పల్లె గ్రామ పంచాయతీ మనే వారిపల్లె గ్రామంలో మూడు రోజులు పాటు జరిగిన ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా మనేవారిపల్లె జట్టు ట్రోఫీ కైవసం చేసుకున్నారు. పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ రెడ్డెప్పనాయుడు తనయుడు హరిప్రసాద్ నాయుడు మాట్లాడుతూ మానేవారిపల్లె గ్రామంలో ప్రసాద్ జ్ఞాపకార్థం జరిగిన క్రికెట్ టోర్నమెంట్ 14 టీమ్ లు పాల్గొన్నాయని ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో మనేవారిపల్లె ఏ, బి జట్టులు తలపడగా ఏ టీమ్ పై బి జట్టు అద్భుతమైన బ్యాటింగ్, బౌలింగ్ అద్భుతమైన ప్రదర్శన కనబరచి విజయం సాధించిందన్నారు. వీరికి ట్రోఫీలతో పాటు నగదు 20,వేలు, రెండవ బహుమతి10వేలు మూడవ బహుమతి మేడిపల్లె జట్టుకు 5000నగదు అందజేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడలు స్నేహపూర్వక సంబధాన్ని పెంపోందిస్తాయని గ్రామీణ ప్రాంతాలలోని యువకులను ప్రోత్సహించినతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహద పడతాయాన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు, టోర్నమెంట్ లలో పాల్గొన్నా క్రికెట్ క్రీడాకారులను ఆర్గనైజర్ హరిప్రసాద్ నాయుడు, వై. శ్రీనివాసులు నాయుడు, ఎం. కుమార్ నాయుడు టి ఎస్ ఇళయరాజ,ఎన్ సురేష్, గ్రామపెద్దలు, ప్రజలు, యువత అభినందనలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో అమ్మ వార్ల కు బోనాలు, దివిటీలు సమర్పించిన ఏ ఎస్ కాలనీ గ్రామస్థులు

రామసముద్రం మార్చి 22 ప్రభాతవార్త



రామసముద్రం మండల కేంద్రంలోని ఏ ఎస్ కాలనీలలో కొలువైన దుర్గలమ్మ, బోయకొండ గంగమ్మ, కుంటిగంగమ్మలకు భక్తి శ్రద్దలతో బోనాలు, దీపాలు మోసి గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి ఉత్సవాలు ప్రారంభమైన జాతర ఉత్సవాలు ఆదివారం ఆంగరంగ వైభవంగా ముగిసాయి. తెల్లవారి జామున గ్రామస్థులు శాస్త్రో ధికంగా బలి చాట నిర్వహించారు. మండల కేంద్రంలో ఏ ఎస్ కాలనీ 1,2 ప్రతి ఇంటి నుంచి మహిళలు పెద్ద ఎత్తున గంగమ్మలఆలయాలకు చేరుకుని కాయ, కర్పూరం, దీపాలు అర్పించి గ్రామాన్ని చల్లగా చూడాలంటూ ప్రార్తించారు. ఈ దీపోత్సవం లో డ్రమ్స్ వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అమ్మవార్ల ను ప్రత్యేక పూలతో అలంకరణ చేసి మేళ తాలాలతో గ్రామోత్సవం నిర్వహించారు, ఈ వేడుకలు తిలకించడానికి గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా హాజరై భక్తి ఉత్సహాలను వ్యక్తం చేశారు. ఉత్సవాలు సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసు కుండా ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. వారి పర్యవేక్షణలో కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ఈ గంగమ్మ జాతర గ్రామంలో అధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.

# సత్ప్రవర్తన కట్టు తప్పితే కఠిన చర్యలు తప్పవు.

తంబళ్లపల్లె మార్చి 22 ప్రభాతవార్త ః



రౌడీలు, డిసీలు, సస్పెక్ట్స్ సత్ప్రవర్తన కట్టు తప్పితే కఠిన చర్యలు తప్పవని తంబళ్లపల్లె ఎస్సై టి అనిల్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం ఆయన పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లు, డీసీలు, సస్పెక్ట్స్ లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని చెడు నడవడిక కలిగిన వారిపై సదా పోలీసు నిఘా ఉంటుందని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఉపేక్షించమని ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు, రాఘవేంద్ర, శివ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సందూరి గంగమ్మ, ఎర్రకోట గంగమ్మకు దీపాలు

రామసముద్రం మార్చి 22 ప్రభాతవార్త

రామసముద్రం మండల పెద్దకురప్పల్లె పంచాయతీ మట్లవారిపల్లి గ్రామంలో కొలువైన సందూరి గంగమ్మ మరియు ఎర్రకోట గంగమ్మకు భక్తి శ్రద్దలతో దీపోత్సవం ఆదివారం ఆంగరంగ వైభవంగా నిర్వహించారు . ప్రతి ఇంటి నుంచి మహిళలు పెద్ద ఎత్తున గంగమ్మ ఆలయానికి చేరుకుని కొబ్బరికాయ , కర్పూరం, దీపాలు అర్పించి గ్రామాన్ని చల్లగా చూడాలంటూ ప్రార్తించారు. అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరణ చేసి మేళ తాలాలతో సందూరి గంగమ్మ పూజారి మాల మహానాడు మండల అధ్యక్షులు కృష్ణప్ప గ్రామోత్సవం నిర్వహించారు, ఈ వేడుకలు తిలకించడానికి గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా హాజరై భక్తోత్సవం వ్యక్తం చేశారు. ఈ ఉత్సవం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసు కుండా మాజీ సర్పంచ్ రైస్ మిల్ వెంకటరమణారెడ్డి, గ్రామ స్థానికులు జనార్ధన్ రెడ్డి,సందూరి రాము,జి నారాయణప్ప, కె గోవిందు, బి గోవిందు,దొరబాబు, టి శ్రీనివాసులు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు వేణుగోపాల్ దగ్గరుండి పర్యవేక్షించారు.వీరితోపాటి గ్రామస్థులు అనేక మంది వారి పర్యవేక్షణలో కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ఈ గంగమ్మ జాతర గ్రామంలో అధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.

# ఇంటి స్థలం పై ఘర్షణ పలువురికి గాయాలు

రామసముద్రం మార్చి 22 ప్రభాతవార్త

రామసముద్రం మండలంలోని ఊలపాడు గ్రామపంచాయతీ బుసాని కురప్పల్లె గ్రామానికి చెందిన వెంకటరమణ కుమారుడు మంజునాథ్ అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులు ఇంటి స్థలం వివాదంతో ఆదివారం ఉదయం ఇరువర్గాలు కొడవలి, రాడ్లు, కర్రలతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో ఇరువురుకి గాయాలయ్యాయి, గాయపడిన వారిని కుటుంబ సభ్యులు పుంగనూరు, మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ఈ సంఘటన జరిగిన గ్రామానికి ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి వెళ్లి ఇరువురితో మాట్లాడి ఏవైనా ఇంటి జాగ భూసమస్యలు ఉంటే మాకు గాని రెవిన్యూ గాని తెలియజేయాలని, ప్రతి చిన్న విషయాలకు గొడవలు పడరాదని ఏవైనా జరగరాని జరిగితే మీకుటుంబాలు వీదిన పడడతాయాన్నారు.ఇరువురు పై కేసు నమోదు చేసి దర్యాప్తే చేసి విచారణ చెప్పడతామన్నారు.

# వేగవంతంగా సిసిరోడ్డు పనులు

నిమ్మనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లె మండలం తవళం పంచాయితీలోని చింతవారిపల్లెలో సిసి రోడ్డు పనులు చురుకుగా జరుగుతున్నాయి. రూ.89లక్షలతో ఈ రోడ్డు పనులు జరుగుతున్నట్లు టిడిపి పార్టీ అధ్యక్షులు రాజన్న తెలిపారు. టిడిపి నాయకులు శ్రీనివాసులురెడ్డిలు చేస్తున్నట్లు తెలిసింది.



**సుమో అనగానే అతి పెద్ద దేహదారుఢ్యం ఉన్న భారీకాయులే గుర్తొస్తారు. చైనా, జపాన్ వంటి దేశాల్లో ఆదరణ ఉన్న ఈ రెజ్లింగ్ క్రీడలో ఎక్కువగా పురుషులే కనిపిస్తారు. ఇలాంటి పురుషాధిపత్యం ఉన్న విదేశీ క్రీడలో రాణించి.. గుర్తింపు సంపాదించుకుంది హేతల్ దావే. భారతదేశంలోనే తొలి, ఏకైక ప్రొఫెషనల్ మహిళా సుమో రెజ్లర్‌గా కీర్తి గడించిన ఆమె. మన దేశంలో గుర్తింపు లేని ఈ క్రీడకు తన విజయాలతో గుర్తింపు తీసుకొచ్చింది. ఆడపిల్లలు ఆటల్లో రాణించడమే అరుదు అనుకొనే ఆ రోజుల్లో.. పురుషాధి పత్యం ఉన్న సుమో రెజ్లింగ్‌లో హేతల్ ఎలా రాణించగలిగింది? ఆమె ప్రయాణం గుర్చి తెలుసుకుందాం !**

మవాషీ బెల్ట్.. సుమో రెజ్లింగ్ క్రీడాకారులు నడుముకి ధరించే బెల్టు ఇది. పెరిగి పెద్దయ్యే క్రమంలో తన తండ్రి సుధీర్ దావే పలుమార్లు ఈ బెల్టు ధరించి సుమో రెజ్లింగ్ సాధన చేయడం గమనించింది హేతల్. దీంతో అప్పటివరకు జూడోలో రాణించాలనుకున్న ఆమె. తన మనసు మార్చుకొని సుమో రెజ్లింగ్ వైపు మొగ్గు చూపింది.

**నాన్నే కోచ్ !...** కామర్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన హేతల్.. తన తండ్రి అన్నయ్యను చూసి భవిష్యత్తులో క్రీడాకారిణిగానే స్థిరపడాలని నిర్ణయించుకుంది. అది కూడా సుమో రెజ్లింగ్ వంటి పురుషాధిక్యత ఉన్న క్రీడలో! చిన్న వయసు నుంచి బొద్దుగా ఉండడం కూడా హేతల్‌కు కలిసొచ్చిందని చెప్పచ్చు. అయితే ఈ క్రీడలో తన కూతురికి శిక్షణ ఇప్పించేందుకు హేతల్ తండ్రి. కోచ్ కోసం చాలా వెతికారు. కానీ సుమో రెజ్లింగ్ క్రీడకు మన దేశంలో అప్పుడు అంత ఆదరణ లేకపోవడం.. మహిళల్ని ఇలాంటి ఆటల్లో ప్రోత్సహించక పోవడం వల్ల కోచ్‌లెవరూ ఆమెకు శిక్షణ ఇచ్చేందుకు ముందుకు రాలేదు. దాంతో తన తండ్రే తనకు కోచ్‌గా మారాడంటోంది హేతల్.

ముంబయిలోని చిన్న గ్రామం మాది. మా తల్లిదండ్రులిద్దరికీ ఆటలంటే చాలా ఇష్టం! కానీ కొన్ని సామాజిక కట్టుబాట్లు, కుటుంబ బాధ్యతల కారణంగా.. వాళ్లు ఆటల్లో రాణించలేక పోయారు. కానీ నాకు అన్నయ్యకు క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గుర్తించి మమ్మల్ని ఈ దిశగా ప్రోత్సహించారు. నాన్నకు సుమో రెజ్లింగ్‌లో ప్రవేశం ఉంది. ఓవైపు ఉద్యోగం చేస్తూనే.. మరోవైపు ఈ క్రీడలో ఔత్సాహికులకు మెలకువలు నేర్పే వారు. నేనూ సుమో రెజ్లింగ్ నేర్చుకుంటానన్నప్పుడు నాన్న చాలా సంతోషించారు. అనుభవజ్ఞుడైన కోచ్ కోసం వెతికారు. ముంబయిలో ఉన్న సుమో రెజ్లింగ్ అసోసియేషన్ వెళ్లాం. కానీ అమ్మాయినన్న కారణంలో ఎవరూ నాకు శిక్షణ ఇవ్వడానికి ముందుకు రాలేదు. అప్పుడు నాన్నే ఉద్యోగం మానేసి.. ఈ క్రీడలో నాకు కోచ్‌గా మారారు. జూడో, సుమో రెజ్లింగ్‌లలో శిక్షణ ఇచ్చారు. అని చెబుతోంది ఫీమేల్ సుమో.

**స్టేడియంలో సాధన.....** చిన్న వయసు నుంచి బొద్దుగా ఉండే హేతల్. తన తపనను మరింతగా పెంచాయంటోందామె. బొద్దుగా ఉండే వారిని మన సమాజం బలహీనులుగా భావిస్తుంది. కానీ జపాన్‌లో లావును దృఢత్వానికి చిహ్నంగా భావిస్తుంటారు. అందుకే ఇలాంటి భారీకాయుల కోసం సుమో రెజ్లింగ్ క్రీడ తెరమీదకొచ్చింది. ఇది ప్రపంచవ్యాప్తంగా పావులారిటీ సంపాదించుకుంది. అందుకే నేనూ అధిక బరువుండే వారు బలహీనులు కాదు. బలవంతులు అని నిరూపించాలనుకున్నా. లావున్నావంటూ అందరూ నన్ను విమర్శిస్తుంటే. దీన్నే నా బలంగా మార్చుకున్నా. నిజానికి ఆ సమయంలో దోహ్యో (సుమో రెజ్లింగ్ సాధన చేసే రింగ్) వంటి కనీస సదుపాయాలేవీ లేకపోవడంతో సాధారణ క్రికెట్ మైదానంలోనే సాధన చేయాల్సి వచ్చేది. అది కూడా పురుష ప్రత్యర్థులతోనే! అంటోన్న హేతల్. సమాజం లోపాలుగా భావించేవే మన ప్రత్యేకతలు అంటూ పలువురిలోనూ స్ఫూర్తి నింపుతోంది.

**200 మ్యాచులు.. పతకాల పంట!** .తన తండ్రి శిక్షణలో సుమో రెజ్లింగ్‌లో ఓనమాలు దిద్దన హేతల్.. సొంతంగా ఈ క్రీడలో మరిన్ని మెలకువలు నేర్చుకుంది. ఈ క్రమంలో సుమో రెజ్లింగ్ వీడియోలు చూస్తూ.. వాటిలోని టెక్నిక్స్‌ని అర్థం చేసుకొని సాధన చేసేది. తన తండ్రి, అన్నయ్యల వద్ద నుంచి నైపుణ్యాలు నేర్చుకోవడంతో పాటు ఒక్కోసారి వారితోనే పోటీపడేది.

## 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సు'లో చోటు..



ఇలా ఈ క్రీడలో ఆరితేరిన హేతల్.. 2008లో ఈస్టోనియాలో జరిగిన 'ప్రపంచ సుమో రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్'లో తొలిసారి పాల్గొని సత్తా చాటింది. ఆపై 'వరల్డ్ గేమ్స్'లోనూ ప్రతిభ కనబరిచిన ఆమె. 2015లో హాంగ్ కాంగ్‌లో నిర్వహించిన 'ఏషియన్ సుమో ఛాంపియన్‌షిప్'లో కాంస్య పతకం అందుకుంది. ఆ మరుసటి ఏడాదే బెంగళూరులో జరిగిన 'జాతీయ సుమో ఛాంపియన్‌షిప్'లో బంగారు పతకం నెగ్గిన ఆమె.. తన కెరీర్‌లో సుమారు 200లకు పైగా జాతీయ, అంతర్జాతీయ మ్యాచుల్లో దేశం తరపు పోటీపడి పతకాల పంట పండించింది. లపు అవార్డు లూందుకుంది. ఇలా సుమో రెజ్లింగ్‌లో రాణిస్తూ.. ఈ క్రీడలో మన దేశాన్ని ప్రపంచపటంలో నిలిపిన హేతల్.. తన అరుదైన ఘనతలతో 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సు'ల్లోనూ చోటు సంపాదించింది.ప్రస్తుతం 'ప్రపంచ సుమో ర్యాంకింగ్స్'లో టాప్-5లో కొనసాగుతోంది హేతల్.

# వృద్ధాప్యం రానివ్వని ఉల్లికాడలు



వంటకు రుచిని అందించే ఉల్లికాడలు ఆరోగ్యాన్నీ పరిరక్షిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు సహా పలు పోషకాలు మెండుగా ఉండే వీటివల్ల కలిగే మరిన్ని ప్రయోజనాలను తెలుసుకుందాం.

- రోజూ వంటల్లో ఈ కాడలను ఉపయోగించడం మంచిది. వీటిలోని విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో వ్యాధినిరోదక శక్తిని పెంచి, సీజన్లలో వచ్చే అనారోగ్యాలను దరికి చేరనివ్వవు. అలాగే వీటిలోని యాంటీ ఈ బాక్టీరియల్,యాంటీ వైరల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లకు గురికాకుండా పరిరక్షిస్తాయి. దగ్గు, జ్వరం ఉన్నప్పుడు ఈ కాడలతో చేసే సూప్ ఉపశమనాన్ని అందిస్తుంది.
- మెనోపాజ్ తర్వాత కాల్షియం లోపించడంతో ఎముకలు బలహీనపడతాయి. ఈ సమస్యను అధిగమించాలంటే తరచూ ఉల్లికాడలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వీటిలోని కాల్షియం, కె విటమిన్ ఎముకలను బలంగా ఉంచుతాయి. అలాగే వీటిలోని సి విటమిన్ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించి హృద్రోగాలను దరి చేరనివ్వదు.
- ఉల్లికాడల్లోని పీచు జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచుతుంది. దీనివల్ల మలబద్ధక సమస్య ఉండదు. అధికబరువుకు దూరంగా ఉండొచ్చు. అలాగే వీటిలోని ఎ,సి,కె విటమిన్లు, కెరోటినాయిడ్స్ కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుతాయి.
- వీటిలోని బయోఫ్లావనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ ప్యాంక్రియాటిక్, పేగు కాన్సర్ వంటివి దరి చేరకుండా చేస్తాయి. అధిక ఈస్ట్రోజన్‌ను తొలగించే సామర్థ్యం ఉల్లికాడల్లో ఉంటుంది. ఇవి రొమ్ము కాన్సర్‌ను నిరోధిస్తాయి.
- ఈ కాడల్లోని యాంటీ ఆక్సిడెంట్స్, పొటాషియం చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిలోని అమినోయాసిడ్స్ చర్మకణాల ఉత్పత్తికి దోహదపడతాయి. సాగే గుణాన్ని తేమని అందిస్తాయి. చర్మాన్ని పొడిబారకుండా ఉంచడంతో వృద్ధాప్య లక్షణాలు త్వరగా దరిచేరవు.
- వీటిలోని మెగ్నీషియం కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉల్లికాడల సూప్ తీసుకుంటే కండరాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని పొందొచ్చు. అలాగే ఉల్లికాడల్లో పుష్కలంగా ఉండే సల్ఫర్ సమ్మేళనాలు మన శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతాయి. దీనివల్ల మధుమేహ సమస్యకు దూరంగా ఉండొచ్చు.

# రెడ్డి కోటలో 11 మంది జూదరులు అరెస్ట్.

తంబళ్లపల్లె మార్చి 22 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె మండలం రెడ్డి కోట పరిధిలో 11 మంది జూద మాడుతుండగా తంబళ్లపల్లె ఎస్సై అనిల్ కుమార్ తన సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి రూ 42,274 సొమ్ము,9 మొబైల్ ఫోన్లు, ఆరు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ కుమార్ విలేకరులకు తెలిపారు.



# నాన్న మార్గదర్శకుడిగా..

**తండ్రులు పిల్లల పెంపకంలో చురుగ్గా పాలుపంచుకోవడం వల్ల వివిధ అంశాలలో తెలివితేటలతో వ్యవహరించడం, భావోద్వేగాల నియంత్రణ, విలువలు ఒంట పట్టించుకోవడం.. మొదలైన విషయాల్లో చిన్నతనం నుంచే పిల్లలు మరింత నేర్పరులుగా తయారయ్యే అవకాశం ఉంటుంది నిపుణులు** చెబుతున్నారు. నాన్ననే మార్గదర్శకుడిగా చూస్తారు.

వెంటతీసుకెళితే.. చాలామంది చిన్నతనంలో తండ్రి ఎక్కడికి వెళ్తే అక్కడికి తామూ వస్తామంటూ మారాం చేస్తుంటారు. అయితే అలాంటి సందర్భాలలో కొన్ని చోట్లకైనా పిల్లల్ని తీసుకెళ్లడం వల్ల సమాజంలో తమ తండ్రి ఎలా ప్రవర్తిస్తున్నారన్న విషయాన్ని పిల్లలు గ్రహించగలుగుతారు. దాన్నిబట్టి నలుగురిలో ఎలా మాట్లాడాలో, ఎలా ప్రవర్తించాలో వారికి కూడా ఒక అవగాహన వస్తుంది. కాబట్టి పిల్లల్ని సాధ్యమైనంత వరకు తమ వెంట తీసుకెళ్లడం మంచిది. అలాగే వీలైనప్పుడల్లా పిల్లల్ని తండ్రి సంరక్షణలో వదిలేయడం మంచిదే. ఫలితంగా వారి నుంచి కొత్త కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం దొరుకుతుంది.

**పెరిగే అవగాహన..** సాధారణంగా తండ్రితో కూతురికి అనుబంధం కాస్త ఎక్కువగానే ఉంటుంది. అయితే అమ్మాయిలు తండ్రులతో ఎక్కువ క్లోజ్‌గా ఉండడం వల్ల వారు ఎదుర్కొనే భావోద్వేగాలు, ఒత్తిళ్లు.. వంటివి దగ్గర్నుంచి గమనించే అవకాశం ఉంటుంది. దీంతో వారికి ఇలాంటి విషయాలపై అవగాహన పెరుగుతుంది. తద్వారా జీవితంలో ఎప్పుడైనా ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు సులభంగా వాటిని అధిగమించగలుగుతారని దాంతో మానసిక ఆరోగ్యంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడదని నిపుణులు చెబుతున్నారు.

**మార్గదర్శకుడిగా....**

తల్లి మాదిగానే తండ్రి పెంపకం వల్ల కూడా పిల్లలకు కష్టసుఖాలు, బరువు-బాధ్యతలు, ప్రేమానుబంధాలు.. మొదలైనవన్నీ చిన్నతనం నుంచి అలవడతాయి. ఎదుగుతున్న కొద్దీ వీటన్నింటిపై పిల్లలకు పూర్తి అవగాహన ఏర్పడే అవకాశం ఉంటుంది. చిన్నప్పట్నుంచీ ఇలాంటి ఎన్నో విషయాలను తండ్రులను చూసి నేర్చుకోవడం వల్ల క్రమంగా తండ్రులే వారికి మార్గదర్శకులుగా మారే అవకాశం ఉంటుంది. ఫలితంగా కెరీర్‌లో, సమాజంలో మంచి గుర్తింపు సంపాదించుకో గలుగుతారు. తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చ గలుగుతారు. తద్వారా తండ్రికి తగ్గ పిల్లలుగా పేరు సంపాదించు కుంటారు.

# వైసీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : ఆదిత్య రెడ్డి



**బద్వేల్ అర్బన్ మార్చి 22 ప్రభాతవార్త :**
బద్వేల్ మండలం బయనపల్లె గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళం అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో యువతతో సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ యువ నాయకుడు మరియు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి హాజరై యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2019 నుండి 2024 వరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు పేద విద్యార్థులు, మహిళలు, వృద్ధులకు ఎంతో మేలు చేశాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతోందని విమర్శించారు. అలాగే వైఎస్ఆర్సిపి నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలపై ఒత్తిడులు ఉన్నప్పటికీ ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకుండా పార్టీకి అండగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు."మీకు ఎలాంటి సమస్య వచ్చినా మీ వెంట నేను ఉంటాను" అంటూ దేవసాని ఆదిత్య రెడ్డి భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కృషి చేయాలని, 2029లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి,రవి కుమార్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### విత్తన గుళికలతో నవధాన్యాల సాగు

# భూమి సారవంతతకు నూతన దారి





**ప్రొద్దుటూరు మార్చి 22 ప్రభాతవార్త :**
మండలం, కామనూరు యూనిట్ పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ మాధవి పాల్గొని రైతులకు ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ విధానం, విత్తన గుళికల తయారీ మరియు ఘన జీవామృతం వినియోగంపై ప్రాయోగికంగా వివరించారు. ఈ సందర్భంగా రైతులు బి. వెంకటరామిరెడ్డి, బి. ప్రభావతి, వి. వెంకటసుబ్బారెడ్డి తమ పొలాల్లో ప్రతి ఒక్కరు 1.00 ఎకరం చొప్పున మొత్తం 3 ఎకరాల్లో PMDS విధానాన్ని అమలు చేశారు. మొత్తం 45 కిలోల వివిధ రకాల విత్తనాలను విత్తన గుళికలుగా తయారు చేసి, 360 కిలోల ఘన జీవామృతంతో కలిపి పొలాల్లో చల్లడం జరిగింది. ఈ PMDS విధానాన్ని నవధాన్యాల సాగు"గా కూడా పిలుస్తారు. ఈ పద్ధతి ద్వారా భూమి 365 రోజుల పాటు పచ్చదనంతో కప్పబడి ఉండి, నేలలో సూక్ష్మజీవుల క్రియాశీలత గణనీయంగా పెరుగుతుంది. దీని వలన నేల సారవంతత మెరుగుపడటంతో పాటు పంటల దిగుబడులు మరియు స్థిరత్వం పెరుగుతాయి. అలాగే, వర్షాకాలానికి ముందుగానే విత్తనాలను గుళికల రూపంలో నేలలో చల్లడం వలన నేలలో ఉన్న సహజ తేమను సమర్థవంతంగా వినియోగించుకొని విత్తనాలు వేగంగా మొలకెత్తుతాయి. తక్కువ వర్షపాతం ఉన్న పరిస్థితుల్లో కూడా విత్తన గుళికలు మంచి మొలకలు ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, తక్కువ ఖర్చుతో స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అనుసరించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

### విద్యార్థుల మధ్యాహ్న భోజనంపై

## చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

**ప్రొద్దుటూరు క్రైం, మార్చి 22, ప్రభాతవార్త:**
గిరకపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా సంఘ వ్యతిరేకంగా ఉన్నాయని ఆయన తక్షణం క్షమాపణ చెప్పాలని స్వర్ణభారత్ ప్రజాపార్టీ కన్వీనర్ మరియు ఫౌండర్ ఎస్.దశరథరామయ్య పేర్కొన్నారు. పేద విద్యార్థులకు పెట్టే అన్నం బలం కోసం ఇచ్చే గుడ్డుపై అభ్యంతరాలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తక్షణం ఆయన ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని భారత జాతికి క్షమాపణ చెప్పాలన్నారు.

### నేడు కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కారవేదిక

**మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :**
అన్నమయ్య జిల్లా మదనపల్లె కలెక్టరేట్‌లో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. అర్జీలపై సమాచారం కొరకు ప్రజలు మీ కోసం కాల్ సెంటర్ నెంబర్ 1100లను సంప్రదించాలని తెలిపారు. ఉదయం 10గంటల నుంచి పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. అర్జీదారులు సమస్యలు విన్నవించేటప్పుడు ఆధారాలతో కూడిన సమస్యలను విన్నవించాలన్నారు. మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావాలని తెలిపారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :**
132/33 కెవి మదనపల్లె సబ్‌స్టేషన్‌ల నందు మరమ్మత్తుల కారణంగా సోమవారం మద్యాహ్నం మద్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏపిఎస్‌పిడిజిఎల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ గంగాదర్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా మదనపల్లె రూరల్ మండలం నందు గల సిటిఎం, పోతబోలు, కురబలకోట మండలంలోని కురబలకోట, కంటేవారిపల్లె, నిమ్మనపల్లె మండలంలోని రెడ్డివారిపల్లె విద్యుత్ ఉపకేంద్రాలు మరమ్మత్తుల కారణంగా విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

### విద్యార్థి కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే

**మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :**
రెండు రోజుల క్రితం బద్రాలచం వద్ద గోదావరి నదిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన మదనపల్లెకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి సతీష్‌కుమార్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఓదార్చారు. ఆదివారం ఎమ్మెల్యే పోతబోలు పంచాయితీలోని వారి స్వగ్రామానికి వెళ్ళి విద్యార్థి భౌతికకాయానికి నివాళులర్పించి వారి తండ్రి నారాయణను ఓదార్చి మనోధైర్యం ఇచ్చారు. విద్యార్థి కటుంబసభ్యులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

### మనోధైర్యమే మూర్చ రోగులకు ఆరోగ్యం

**డాక్టర్ గోపాలం శివనారాయణ**

**మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :**
మనోధైర్యమే మూర్చ వ్యాధితో భాదపడుతున్న రోగులకు ఆరోగ్యం నింపుతుందని డాక్టర్ గోపాలం శివనారాయణ తెలిపారు. పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట నందుగల వెలుగు సంస్థలో జీబిఆర్ ఫౌండేషన్ విజయవాడ వారు మూర్చవ్యాధి శిభిరం, హెల్ప్‌ఏజ్ ఇండియా హైదరాబాద్ వారు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి మూర్చ వ్యాధితో భాదపడుతున్న రోగులకు మనోధైర్యాన్ని నింపుతూ వారికి సరిపోయే మందులను అందజేశారు. శిబిరానికి విచ్చేసిన రోగులకు సహాయకులకు సలహాలు, సూచనలు తెలియజేశారు. అనంతరం మరో ముఖ్య అతిధి రమేష్ మాట్లాడుతూ వృద్యాప్యంలో మానసిక ఆరోగ్యం చాలా అవసరమని,మానసిక ప్రశాంతత కొరకు వృద్దులు ఎలాంటి పనుల్లో నిమగ్నం అవాలో వివరించారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మునిగోపాలక్రిష్ణ, డాక్టర్ మునిరత్నమయ్య వృద్దులకు మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, మునిరత్నం, తిరుపతిరావు, కన్వీనర్ భాగ్యలక్ష్మి, వార్డెన్ స్వీటి, సిబ్బంది అతిధులను సత్కరించారు.




సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులను సత్కరిస్తున్న దృశ్యం

# మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

**మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :**
మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం పట్టణంలోని చిత్తూరు బస్టాండు బొంతవారిసత్రంలో చెవిటి, మూగ మహిళా అంతర్జాతీయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో బధిరులైన మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం చేయూత నిస్తొందన్నారు. ప్రధానంగా ప్రతి ఒక్కరికి పక్కాగృహం, పెన్షన్, అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. సాధారణ మహిళలతో సమానంగా వీరు రాణించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చెవిటి, మూగ సంఘం అధ్యక్షులు జివి.శివకుమార్, చంద్రశేఖర్, టిడిపి నాయకులు రఘుపతినాయుడు, జయన్న, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే చిప్పిలి హంద్రీనీవా కాలువ గట్టున నూతనంగా వేసిన సిసిరోడ్డు పనులను పరిశీలించారు. పనులు నాణ్యతగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎన్నో ఏళ్ళుగా రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న బిసి కాలనీ వాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రమణ, గుత్తేదారుడు నందకుమార్, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.




ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

### జాబ్ క్యాలెండర్‌లో

## పీఈటి పోస్టులు మంజూరు చేయాలి

**శ్యాప్ జిల్లా అధ్యక్షులు నరేష్‌బాబు**

**మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :**



2026 జాబ్ క్యాలెండర్‌లో వ్యాయామ విద్య పోస్టులు మంజూరు చేయాలని శ్యాప్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పి.నరేష్‌బాబు ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉగాది సందర్భంగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో పిఈటి పోస్టులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పాఠశాల విద్యలో భాగంగా వ్యాయామ విద్య విభాగంలో ఎటువంటి పీడి పోస్టులు చూపించకపోవడం శోచనీయమన్నారు. క్రీడలకు ప్రాధాన్యం ఇస్తామంటూ చెప్పడం తప్ప ఆచరణలో శూన్యం అన్నారు. వ్యాయామ విద్యపై చిన్నచూపు చూపడం తగదని, విద్యార్థుల్లో అంతరించిపోతున్న క్రమశిక్షణను వ్యాయామ విద్యపై ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి పిఈటి పోస్టులను విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా మంజూరు చేయాలన్నారు. ఇంటర్ మీడియట్ నుంచి వ్యాయామ విద్య అవసరం అన్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ఇంటర్ మీడియట్ కళాశాలలకు 64 పీడి పోస్టులు ఖాళీగా ఉన్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా 630పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. దశాబ్ద కాలంగా ఇవి భర్తీకి నోచుకోలేదన్నారు. ప్రభుత్వం చొరవ చూపి పిఈటి పోస్టులను భర్తీ చేయాలన్నారు.

### ఇంజనీరింగ్ విద్యార్థి మృతి భాదాకరం

**రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు చినబాబు**

**మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :**
ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి కుటుంబానికి తోడుగా ఉండాల్సిన విద్యార్థి పాస్యెం సతీష్‌కుమార్ ఆకస్మిక మృతి బాదాకరమంటూ రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు తెలిపారు. ఆదివారం రూరల్ మండలంలోని పోతబోలు గ్రామంలో విద్యార్థి పార్థీవదేహానికి ఆయన నివాళులర్పించి కుటుంబసభ్యులను, తండ్రి నారాయణను ఓదార్చారు. రెండు రోజుల క్రితం బద్రాచలం వద్ద గోదావరి నదిలో నలుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలిసిందే. వారిలో ఒకరు మదనపల్లె వాసి కావడం ఈ ప్రాంత వాసులను విషాదంలో నింపింది. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి తాజ్ పఠాన్ ఖాదర్‌ఖాన్, టిడిపి నాయకులు వెంకటేష్, సుధాకర్, వెంకటరమణ, ప్రసాద్, జికె.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

### రూ.102కోట్లకు చేరిన

# టౌన్‌బ్యాంకు డిపాజిట్లు

**కో-ఆపరేటీవ్ బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ల విద్యాసాగర్**



సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మెన్

**మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :**
ది మదనపల్లె కో-ఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు డిపాజిట్లు రూ.102కోట్లకు చేరిందని బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ల విద్యాసాగర్ తెలిపారు. ఆదివారం బ్యాంకు ఆవరణంలో 2025-26 సంవత్సరం రెండవ సాధారణ మహా జనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఛైర్మెన్ మాట్లాడుతూ బ్యాంకు డిపాజిట్లు వందకోట్ల రుపాయలకు పైబడగా వీటిలో ఇప్పటి వరకు రూ.78.22కోట్లు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. బ్యాంకు యొక్క వ్యాపార ధనం రూ.111.22కోట్లుకు చేరిందన్నారు. బ్యాంకు సొంత నిధులు రూ.11.81కోట్లు కలవన్నారు. బ్యాంకు డిపాజిట్లు పెరగడం వల్ల బ్యాంకు టైర్ ఒక్కస్థాయి నుంచి రెండవ స్థాయికి చేరడం జరిగిందన్నారు. త్వరలోనే పీలేరు పట్టణంలో మరో బ్రాంచ్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. రూ.5కోట్లతో అక్కడ డిపాజిట్లు సేకరణ చేసి బ్యాంకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. బ్యాంకు ఖాతాదారులకు సాంకేతికపరమైన సేవలు అందించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకొంటామన్నారు. బ్యాంకు అభివృద్దే ప్రధాన లక్ష్యంగా పాలకవర్గం పనిచేయడం జరుగుతుందన్నారు. బ్యాంకు నుంచి తీసుకొన్న రుణాలు ఖాతాదారులు సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మెన్ భాస్కర్‌కుమార్, బ్యాంకు ఛీఫ్ ఎగ్జిక్యూటీవ్ అధికారి పివి.ప్రసాద్, డైరెక్టర్లు రవికాంత్, రవీంధ్రనాత్, ముక్తియార్‌ఖాన్, సోమశేఖర్, నాదేళ్ళ వెంకటప్రసాద్, ఆకుల క్రిష్ణమూర్తి, జోలిపాలెం దేవేంధ్ర, సర్దార్‌ఖాన్, ఆర్.భాస్కర్, నిరంజన్, బ్యాంకు మేనేజర్ జయచంద్రానాయుడు, రవిచంద్రారెడ్డి, రాజశేఖర్, రాధిక, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

### 27న తిరుణాల మహోత్సవం

**కలసపాడు, మార్చి 22 ప్రభాతవార్త :**
మండలంలోని మహానంది పల్లె గ్రామంలో 27న వీరాంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం, శ్రీ సీతారాముల వారి కళ్యాణం జరుగుతుందని తదనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని 28వ తేదీన బండలాగుడు పోటీలు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, చెక్కభజన, కోలాటం జరుగుతాయని గ్రామ పెద్దలు తెలిపారు తెలిపారు. బండలాగుడు పోటీలలో ఐదు బహుమతులు ప్రధానం చేయబడతాయని తెలిపారు. మొదటి బహుమతి 60 016, రెండవ బహుమతి 40 016, మూడవ బహుమతి 30016,నాలుగో బహుమతి 20 016,ఐదవ బహుమతి 10016 బహుమతిగా ప్రధానం చేస్తారని గ్రామ పెద్దలు తెలిపారు.

### ఇంటి స్థలం వివాదంతో రైతుపై దాడి

**మదనపల్లెక్రైమ్, మార్చి 22 ప్రభాతవార్త.**
భూ వివాదంతో ఓ రైతుపై దాడి చేసిన సంఘటన ఆదివారం రామసముద్రం మండలంలో జరిగింది. బాధిత రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామసముద్రం మండలం కురప్పల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ కొడుకు రైతు మంజునాథ్(48)కి, అదే ఊరికి చెందిన సిద్దరాజు, వెంకటరమణ, శ్రీనివాస్ కు ఇంటి స్థలం పై వివాదాలున్నాయి. ఈ క్రమంలో మంజునాథ్ ఉదయం ఇంటి స్థలం వద్ద ఉండగా సిద్దరాజు, వెంకటరమణ, శ్రీనివాస్‌లు రాళ్లు, కర్రలతో దాడిచేసి గాయపరిచారు. బాధితున్ని కుటుంబీకులు వెంటనే మదనపల్లికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు . రామసముద్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### రైతుకు తీవ్ర గాయాలు

**మదనపల్లెక్రైమ్, మార్చి 22 ప్రభాతవార్త.**
కొబ్బరి చెట్టుపై నుంచి పడి ఓ రైతు గాయపడ్డ సంఘటన ఆదివారం ములకలచెరువు మండలంలో జరిగింది. ప్రమాదానికి సంభందించి బాదితుని కుటుంబీకులు తెలిపిన వివరాలు.. కాలవపల్లి లో నివాసం ఉన్న రైతు మోలాలి సాబ్ (45) ఊరికి సమీపంలోని తన వ్యవసాయ బావి వద్ద ఉన్న కొబ్బరి చెట్టెక్కి కొబ్బరి కాయలు కోస్తుండగా, ప్రమాద వశాత్తు కింద పడి గాయపడ్డాడు. కుటుంబీకులు గమనించి బాదితున్ని వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు.

### వేటగాళ్ల ఉచ్చులో పడి వ్యక్తి మృతి

**పీలేరు ,గుర్రంకొండ, మార్చి 22, ప్రభాతవార్త;**
వేటగాళ్ళ ఉచ్చులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని తరిగొండ గ్రామం ప్యారంపల్లి ఫారెస్ట్ బీట్లో చోటు చేసుకొంది. వివరాలు ఇలా వున్నాయి. అసలే వేసవికాలం విద్యుత్ సరఫరా అంతంత మాత్రమే ఉండడంతో అడవి పందుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు గమనించక వాల్మీకిపురం మండలం ప్యారంపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం యాదవ్ అక్కడికక్కడే మృతి చెందారు. తరిగొండ పంచాయితీ ప్యారంపల్లి ఫారెస్ట్లో అడవి జంతవులకు తీసిన కరెంట్లో వాల్మీకిపురం మండలం ప్యారంపల్లికి చెందిన సుబ్రమణ్యంయాదవ్ (46), ఆ ఉచ్చులో పడి మృత్యువాత పడ్డాడు. అడవి జంతువులను వేటాడడానికి వెళ్ళి, అడవి జంతువులకు కరెంట్ తీయడంతో సుబ్రమణ్యం దురదృష్టవశాత్తు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. వేటగాళ్ళు నేరాన్ని తారుమారుచేసేందుకు మృతదేహం ప్రమాదం జరిగిన ప్రదేశం నుండి వ్యవసాయ పొలంలో పడేసి అనుమానం రాకుండా కుట్రలు పన్నినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని భోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కుటుంబ యజమాని మృతి చెందడంతో ప్యారం పల్లిలో విషాదఛాయలో అనుముకున్నాయి.పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడి కావాల్సి వుంది.



### 25 నుంచి కురబలకోటలో బ్రహ్మోత్సవాలు

**కురబలకోట మార్చి 22 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన కురబలకోటలో వెలసిన శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 25 నుంచి నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్త కేబీ లక్ష్మణరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 25న అంకురార్పణం, 26న ధ్వజరోహణం, హనుమంత వాహనం, 27న సింహ వాహనం 28న శేష వాహనం, 29న సూర్య ప్రభ , 30న మోహిని ఉత్సవం, గజవాహనం, 31న రాత్రి కళ్యాణోత్సవం ( గరుడోత్సవం), ఏప్రిల్ 1 బ్రహ్మ రథోత్సవం (పగలు తిరుణాల), 2న అశ్వ వాహనం, 3న వసంతోత్సవం, హంస వాహనం 4 న శ యనో హోత్సవంతో ముగుస్తాయని ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

### ప్రజల సమస్యలను సత్యం పరిష్కరిస్తాం

**తహసిల్దార్ శివకుమార్**

**పీలేరు మార్చి 22 ప్రభాతవార్త:**
గతంలో పీలేరు మండల ప్రజలు జిల్లా ఉన్నతాధికారులతో పాటు పీలేరులో జరిగే ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పిజిఆర్ఎస్‌లో ఇచ్చిన అర్జీలను ఇప్పటికే 60 శాతం పరిష్కరించామని మిగిలిన 40 శాతం కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామని అలాగే మండల పరిధిలో ఉన్న వివిధ రకాల రెవెన్యూ సమస్యలైన ముటేషన్లు విద్యార్థులకు ఇవ్వాల్సిన సర్టిఫికెట్లు పెండింగ్లో ఉన్న ఫ్యామిలీ సర్టిఫికెట్లు తోపాటు ప్రజలు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క అర్జీని పరిశీలించి సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసిల్దార్ శివకుమార్ అన్నారు. అదేవిధంగా నేడు జరిగే పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో మండల ప్రజలు సమస్యలుంటే నేరుగా ఫిర్యాదు చేస్తే వాటిపై పరిశీలించి గ్రామాలలో లోతుగా భూములను పరిశీలించి రెవెన్యూ అధికారుల నివేదిక తయారుచేసి పరిష్కరించేందుకు ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో అందజేసేందుకు ముందు ఉంటామని ఆయన అన్నారు. అక్రమంగా వ్యాపారస్తులు ఇసుక తరలిస్తున్న విషయం పలు పత్రికలలో ప్రచురించిన వార్తలపై స్పందించిన తహసిల్దార్ గ్రామాలలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను గృహాలకు కాకుండా వ్యాపారాలకు బయట ప్రాంతాల కర్ణాటక తమిళనాడుకు 10 చక్రాల లారీల్లో తరలిస్తున్నారని సమాచారం అందిందని వాటిపై నిఘా ఉంచడమే గాక వాహనాలు సీజ్ చేసి కేసుల నమోదు చేస్తామని ఆయన అన్నారు ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా ప్రభుత్వ భూములలో అక్రమంగా ఎవరైనా ప్రవేశిస్తే వాటిపై పూర్తిగా నిషేధించి చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ కట్టడాలను తొలగించేందుకు కూడా వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.

### మైనార్టీలకు ఉపాధి కల్పించండి

**పీలేరు మార్చి 22 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో ఉన్న మైనార్టీలకు నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఉపాధి కల్పించాలని మైనార్టీ యువ నాయకుడు అబ్దుల్లా అలియాస్ ప్యారు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మైనార్టీలకు మొండి చేయి చూపించాయని కూటం ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మైనార్టీలు మద్దతుగా ఉన్నారని మైనార్టీ కార్పొరేషన్ ద్వారా పేద ముస్లింలకు వివిధ రకాల చేతి పనుల కోసం రుణాలు కల్పించి బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా సబ్సిడీ మంజూరు చేయాలని ఆయన కోరారు.

### మతాలకతీతంగా శివుని సేవలో విద్యాధికులు



**తంబళ్లపల్లె మార్చి 22 ప్రభాతవార్త ః**
దైవత్వానికి మతం అడ్డు కాదని ఆదివారం మల్లయ్య కొండ మహాశివుని మైనార్టీ విద్యాధికులు, సమాజ సేవకులు దర్శించుకోవడం విశేషం. ఉదయం డాక్టర్ హీనా(ఎంబిబిఎస్. ఎండి) డాక్టర్ జునైద్ (ఎంబిబిఎస్) డాక్టర్ బాబాజీ, డాక్టర్ మస్సు, డాక్టర్ షాకీర్ (ఎండి) ఖతీజా(ఎంబీఏ డిఫారమ్) సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్లు షబ్ నమ్, ఎండి రఫీ, సాఫియా కౌసర్, ఖాదర్ బీ, మస్తానమ్మ, చిట్టెమ్మ,షయాన్, బున్ను లు మహా శివుడికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వామిలు వారికి తీర్థప్రసాదాలు అందించారు.

### ఆర్ఎస్ఎస్ కార్యకర్తల కవాతు.



**తంబళ్లపల్లె మార్చి 22 ప్రభాతవార్త ః**
తంబళ్లపల్లె మండల కేంద్రంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కవాతు నిర్వహించారు. ఉదయం ఆర్ఎస్ఎస్ పతాకంతో కార్యకర్తలు తమ డ్రస్ కోడ్ తో ఎంపీడీవో కార్యాలయం నుండి క్రాస్ రోడ్డు మీదుగా ఐటిఐ, పాత బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, జూనియర్ కాలేజ్ మీదుగా తంబళ్లపల్లె పురవీధుల్లో కవాతు నిర్వహించారు. ఈ కవాతులో ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు చిత్రపటాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పాత జూనియర్ కాలేజీ గ్రౌండ్లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు క్రమశిక్షణ తో కూడిన సమాజ నిర్మాణ లక్ష్యం కోసం పనిచేయాలని సూచించారు. జాతీయ వాదం, దేశ సాంస్కృతిక హిందూ జాతీయ వాదాన్ని ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా భారత్ మాతాకీ జై నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులతోపాటు బిజెపి సీనియర్ నాయకుడు రమణారెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు రమణ, మగ్గాలు లక్ష్మయ్య, మాజీ అధ్యక్షులు రామ స్వామి రెడ్డి, రాఘవరెడ్డి, శంకర్ రెడ్డి, యుగంధర్, శంకర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా పని చేద్దాం

**పీలేరు, మార్చి 22 ప్రభాతవార్త:**
వైఎస్సార్సీపీ పటిష్టతకు కలిసికట్టుగా పని చేద్దామని పార్టీ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రేగళ్ల పంచాయతీ, నగిరిలో వైఎస్సార్సీపీ గ్రామ కమిటీతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. పార్టీలో గ్రామ కమిటీలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. గుర్తింపు కార్డు పొందిన ప్రతి కార్యకర్తకూ పార్టీ తరపున రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో పని చేసి పార్టీ పూర్వ వైభవానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధారెడ్డి, సుధీర్ రెడ్డి, బాలకృష్ణ, నాగరాజ నాయుడు వెంకటరెడ్డి. ముబారక్, అబ్దుల్ రజాక్, రెడ్డిశేఖర, రమేష్, మల్లి, మణికంఠ నాయుడు, బాలాజీ, దేవేంద్ర, లక్ష్మణ్ రెడ్డి, రహీమ్, మోహన్, రామచంద్రారెడ్డి, కరీముల్లా, వాసుదేవపిళ్లై తదితరులు పాల్గొన్నారు.



## శిల్పరామంలో సందడి చేసిన
# వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

చిన్నారుల నృత్య ప్రదర్శనలకు ప్రేక్షకుల కరతాళ ధ్వనులు



ఆకట్టుకున్న చిన్నారులను నృత్య ప్రదర్శన

**పులివెందుల, మార్చి 22, ప్రభాతవార్త :**
పులివెందుల పట్టణ పరిధిలోని శిల్పారామం ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు సందడిగా సాగాయి. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి కళాతరంగిని సమస్త రాజేష్ బాబు కళా బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మూషిక వాహన భరతనాట్యం, గరుడ గమన భరతనాట్యం, ఐగిరి నందిని అమ్మవారి నృత్యం, మధుర నగరిలో సినీ నృత్యాలు, శశిరేఖా శశిరేఖ, చందమామయు జానపద నృత్యం, స్నేక్ డాన్స్, చక్కని తల్లికి చాంగుబలా, వన్నెలాడి టిక్కులాడి జానపద నృత్యం, శంకర నాద శరీరపర భరతనాట్యం తదితర ప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారుల చక్కటి అభినయానికి ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంతో శిల్పరామం ప్రాంగణం కళాత్మక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో శిల్పరామం పరిపాలన అధికారి టి. విశ్వనాథ్ రెడ్డి, సూపర్వైజర్ బి. సుబ్బారావు, ఎం. ఇస్మాయిల్ తదితర సిబ్బంది పర్యవేక్షించారు.



పెద్ద ఎత్తున హాజరైన ప్రజానీకం

## అరటి రైతులను
# ప్రభుత్వం ఆదుకోవాలి



**వేంపల్లె మార్చి 22 (ప్రభాత వార్త)**
మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం ద్వారా కూటమి ప్రభుత్వం తక్షణం అరటి రైతులను ఆదుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రె డ్డి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అరటి రైతులు గిట్టుబాటు ధర లభించక, వ్యాపారస్తులు రాక అడిగే వారు లేక కొనేవారు లేక అల్లాడిపోతున్నారన్నారు. ఒక ఎకరా అరటి పంట సాగు చేసేటందుకు లక్ష ఇరవై వేల నుంచి 1,50,000 వరకు ఖర్చు అవుతుంది. గతంలో ఒకానొక సందర్భంలో వ్యాపారస్తులు ట.న్ను అరటిపళ్లను 32 వేల రూపాయలకు కొనడం జరిగింది. ప్రస్తుతం టన్ను అరటి నాలుగు వేల రూపాయలకు కూడా అడిగే వారు లేరు. అందువల్ల అరటి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు లోనవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే మార్కెట్ ఇంటర్వెన్షన్స్ ద్వారా రంగ ప్రవేశం చేసి టన్ను 15000 రూపాయలు చొప్పున ప్రభుత్వమే కొనవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మధ్యాహ్న భోజన పథకంలో, అంగన్వాడీ సెంటర్లలో, హాస్టల్లలో అరటిపల్ల వినియోగాన్ని ప్రభుత్వం పెంచాలి అని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**పాతాళానికి పడిపోయిన రూపాయి విలువ..**
మోడీ పాలనలో గతంలో ఎన్నడు లేని విధంగా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ పాతాళానికి పడిపోవడం శోచనీయమని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చేనాటికి 2014లో ఒక డాలర్ విలువ 68 రూపాయలుగా ఉండేది. అప్పుడు నరేంద్ర మోడీ, తదితర బిజెపి నాయకులు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పై వి రుచుకుపడ్డారు. తాము అధికారంలోకి వస్తే రూపాయిని బలోపేతం చేస్తామని ఉత్తర కుమార ప్రగల్బాలు పలికారు. కానీ ప్రస్తుతం గతంలో ఎన్నడు లేని విధంగా రూపాయి విలువ పాతాళానికి పడిపోయింది. ప్రస్తుతం ఒక డాలర్ విలువ 93. 71 రూపాయలుగా ఉంది. ఇది ఆల్ టైం రికార్డ్. దీనివలన దిగుమతుల బిల్లు పెరుగుతుంది.విదేశీ మారక నిల్వలు కరిగిపోతాయి. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పెట్రోల్, డీజిల్, పప్పు ధాన్యాలు, నూనెలు, ఎరువులు, తదితర వాటి ధరలు పెరుగుతాయి. విదేశీ విద్య భారమవుతుంది.వెంటనే రూపాయిని బలోపేతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తులసి రెడ్డి మోడీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# తీర్పులు వెలువరింపు జాప్యం నివారించాల్సిందే

(సుప్రీం కోర్టు తీర్పు)
**బద్వేలు లీగల్, మార్చి 22 ప్రభాతవార్త:**
న్యాయస్థానాలలో వాదనలను వినిన తరువాత ఆయా "తీర్పులు న్యాయమూర్తులు రిజర్వు చేసి నెలల తరబడి వెల్లడించకుండా ఉండడం ఓ గుర్తించదగ్గ వ్యాధి. దీనిని తక్షణమే నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది." అని సుప్రీం కోర్టు ధర్మాసనం అభిప్రాయపడుతూ సకాలంలో న్యాయం అందకపోవడం అనేది వ్యవస్థకు పెను సవాలుగా మారుతున్నదని ఆందోళనను వ్యక్తం చేసింది. వివరాల్లోకి వెళితే జార్ఖండ్ హైకోర్టు డబ్ల్యుపి(సిఆర్ఎల్) నెం.169/2025, పీలాపహాన్ ఎదిరి ది స్టేట్ ఆఫ్ జార్ఖండ్ వగైరా కేసుల విచారణ సందర్భంగా జార్ఖండ్ హైకోర్టు ఓ పిటీషన్ను కొట్టివేస్తున్నట్లుగా గత సంవత్సరం డిశంబరు 4వ తేదీన మౌఖికంగా ప్రకటించి ఇంతవరకూ ఆ తీర్పు ప్రతిని వెబ్సైట్లో అప్లోడ్ చేయకపోవడంపై దాఖలైన పిటీషన్ను ఛీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా భాగ్చీ మరియు జస్టిస్ విపుల్ ఎమ్ పంచోలి లతో కూడిన ధర్మాసనం విచారించి తీర్పు ప్రతిని సంబంధిత న్యాయవాదికి అందచేయాలంటూ జార్ఖండ్ హైకోర్టును ఆదేశించింది. కాగా "న్యాయవ్యవస్థలో ప్రధానంగా కొందరు న్యాయమూర్తులు కష్టపడి అందరి వాదనలను విన్న తరువాత తీర్పులను రిజర్వు చేస్తారని, మరి కొందరు తీర్పులను వెల్లడించడంలో సుదీర్ఘజాప్యం చేస్తారని, ఇది కూడా సమస్యలను సృష్టిస్తుంది కాబట్టి ఇది వ్యవస్థ ముందున్న ఒక సవాలని తాము ఏ ఒక్క వ్యక్తికి వ్యతిరేకం కాదని కానీ ఇది న్యాయ వ్యవస్థలో గుర్తించదగిన మరియు సమర్ధవంతంగా సరిదిద్దాల్సిన లోపం అని దీనికి అత్యంత సహకారం అవసరము. అది తప్పక జరగాలని, తీర్పులు ఇవ్వకుండా కాలయాపన చేయడం అంటే చట్టం గౌరవంతో అడ్డుకోవడమేనని, ఇది వ్యవస్థను పీడిస్తున్న ఒక రుగ్మత" అని, విచారణలు ముగిసిన తరువాత విషయాలను అధికారికంగా రిజర్వ్ చేయడానికి బదులుగా కొంతమంది హైకోర్టు న్యాయమూర్తులు వాటిని ప్రధాన కారణాల జాబితాలో చేర్చి పదేపదే వాయిదా వేస్తున్నారని తద్వారా సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం రిజర్వ్ చేయబడిన తీర్పులకు వర్తించే పరిశీలనను సమర్ధవంతంగా తప్పించుకుంటున్నారని ఇది ఒక పెరుగుతున్న ప్రత్యామ్నాయ మార్గమని ఎత్తిచూపుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య చంద్ర అభివర్ణించారు. ఈ సందర్భంగా సిజెఐ జస్టిస్ సూర్యచంద్ర మాట్లాడుతూ తన పదహైదు సంవత్సరాల హైకోర్టు అనుభవంలో తీర్పును మూడు నెలలు మించి రిజర్వు చేయలేదని గుర్తు చేశారు. అంతే కాక భవిష్యత్తులో జరగనున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల సమావేశంలో ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించి అనవసరమైన జాప్యాలను అరికట్టేలా పరిష్కారం కనుగొంటామని హామీ ఇస్తూ తీర్పుల వెల్లడిలో పారదర్శకత కోసం రిజర్వు చేసిన తేదీలను ఖచ్చితంగా రిజిష్టరీ చేయాలని ఇప్పటికే దేశంలోని అన్ని హైకోర్టుకు ఆదేశాలను జారీ చేసినట్లుగా సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పును వెలువరించింది.

# సిద్దవటం కోటలో పర్యాటకుల బాసి ఖుద్బా వేడుకలు

జామియా మస్జిద్ లో నమాజ్ చేసిన పర్యాటకులు





**సిద్దవటం మార్చి 22 ప్రభాతవార్త:**
సిద్దవటం కోటలో ఆదివారం పర్యాటకులు బాసి ఖుద్బా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కడప జిల్లా వ్యాప్తంగా ముస్లిం సహోదరులు శనివారం పవిత్ర రంజాన్ వేడుకలను నిర్వహించుకున్న విషయం విధితమే. ఈ మేరకు కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, జమ్మలమడుగు, బద్వేలు, పోరుమామిళ్ల, మైదుకూరు, రాజంపేట, నందలూరు లకు చెందిన ముస్లిం పర్యాటక సోదరులు పర కోటలో హైదరాలీ నిర్మించిన సయ్యద్షా, బిస్మిల్లాషా ఖాద్రి దర్గాలో ఫాతేహాను నిర్వహించారు. అలాగే పరకోటలోని జామియా మస్జీద్లో పర్యాటకులు అసర్ నమాజ్ చదువుకున్నారు. వారి వెంట తెచ్చుకున్న అన్నపానీయాలను కుటుంబ సభ్యులతో కలిసి దర్గా వద్ద స్వీకరించారు. అనంతరం చిన్న పిల్లలు, పెద్దలు కుటుంబసభ్యులతో కలిసి పెన్నానదిలో కేరింతలు కొడుతూ ఉల్లాసంగా జలకాలాడారు. యువత ముఖ్యంగా కోటలో తిరిగి పార్కులలో సెల్ఫీలు, ఇంస్టాగ్రామ్ లో వీడియోలు తీసి అప్లోడ్ చేసుకుంటూ బిజీబిజీగా గడిపారు. కోటలో ఎక్కడ చూసినా పర్యాటకులతో కిటకిటలాడింది. సాయంత్రం వారి వాహనాలలో కుటుంబసభ్యులతో కలిసి గమ్యాలకు బయలుదేరి వెళ్లారు.

# భారతదేశాన్ని ప్రపంచంలో జగద్గురు స్థానంలో నిలపడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం






**పోరుమామిళ్ల రూరల్, మార్చి 22 ప్రభాత వార్త :**
భారతదేశాన్ని ప్రపంచంలో జగద్గురు స్థానంలో నిలపడమే ఆర్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమని ప్రాంత ఘోష్ సత్య నారాయణ అన్నారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఉగాది ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఆర్ఎస్ఎస్ పథ సంచలన కార్యక్రమాన్ని పోరుమామిళ్ల పట్టణం లోని వెంగమాంబ హై స్కూల్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు పెద్ద ఎత్తున పాల్గొని పోరుమామిళ్ల ప్రధాన రహదారి గుండా పద సంచలనం చేశారు. ఈ కార్యక్రమంలో ఫణి రావు స్వామి, బాల రంగయ్య, గురుమూర్తి, రామకృష్ణారెడ్డి, శివాజీ, సాయి, చెన్నయ్య, రామ లక్ష్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, చెన్న కృష్ణయ్య పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత గుండె వైద్యశిబిరం విజయవంతం

- నిస్వార్థంతో సేవ చేయడమే రోటరీ క్లబ్ ధ్యేయం - రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి

**జమ్మలమడుగు, మార్చి 22, ప్రభాతవార్త:**
మైలవరం మండలంలోని వేపరాల జిల్లా పరిషత్ హైస్కూల్లో రోటరీ క్లబ్ మరియు మానవతా స్వచ్ఛంద సంస్థ తరుపున నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరాన్ని కిమ్స్ సవేరా హాస్పిటల్ డా.కె.వనీంద్ర మరియు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి, జోనల్ సెక్రటరీ కుండా భాస్కర్ మరియు సెక్రటరీ సంజీవరాయుడు, మానవతా సంస్థ సెక్రటరీ నరసింహులు కలిసి రిబ్బన్ కటింగ్ చేసి లాంచనంగా ఆదివారం ప్రారంభించారు. అనంతరం మారెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రోటరీ మరియు మానవతా సంస్థలు సమిష్టిగా కలిసి సేవా దృక్పథంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో ఉన్న ప్రతి సభ్యుడు సేవే లక్ష్యంగా పని చేస్తారని తెలిపారు. ఇందులో భాగంగానే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డా.కె.వనీంద్ర మాట్లాడుతూ ఉచిత గుండె వైద్య శిబిరంలో వేపరాల మరియు సమీప గ్రామాల నుంచి 78 మందికి ఉచితంగా గుండె పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరంలో 10 మంది వ్యక్తులు మెరుగైన వైద్యం కోసం కిమ్స్, సవేరా హాస్పిటల్, అనంతపురానికి రెఫర్ చేశారు. వీరికి కూడా ఉచితంగా వైద్య సేవలు చేస్తామని తెలిపారు. బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు చేశామన్నారు. డా.ఎం.ఎల్.నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోటరీ మరియు మానవతా సంస్థల ఆధ్వర్యంలో సేవా దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంజరిగిందన్నారు. రోటరీ క్లబ్ జోనల్ సెక్రటరీ కుండా భాస్కర్ మాట్లాడుతూ సమాజంలో గుండె జబ్బులతో బాధపడే వారికి సేవా దృక్పథంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యాధిగ్రస్థులను గుర్తించి వారికి అన్ని రకాల పరీక్షలు చేసినట్లు తెలిపారు. ఉచిత గుండె వైద్య శిబిరంలో వచ్చిన ప్రజలకు చల్లటి మజ్జిగను అందించారు. ఈ ఉచిత గుండె వైద్య శిబిరం సేవా కార్యక్రమంలో హైస్కూలుకు చెందిన స్కౌట్ విద్యార్థులు పాల్గొని సేవలందించారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రోటరీ మరియు మానవతా సంస్థ ఆధ్వర్యంలో వైద్య బృందం సభ్యులను ఘనంగా దుశ్శాలువాలతో సన్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా సెక్రటరీ నరసింహులు, రోటరీ సభ్యులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మానవతా సంస్థ సభ్యులు ఓబుల్రెడ్డి, యు.మస్తాన్రెడ్డి, సుబ్బారెడ్డి, కిమ్స్ సవేరా హాస్పిటల్ బృందం అసిస్టెంట్ మేనేజర్ రామాంజనేయులు, అరవింద్, కిమ్స్ సేవారా హాస్పిటల్ సిబ్బంది, స్కౌట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించిన మల్లికార్జున రావు



**వేంపల్లె మార్చి 22 ప్రభాతవార్త**
స్థానిక శ్రీ సాయినగర్లో నూతనంగా వెలసిన దుర్గమ్మ ఆలయాన్ని ఆదివారం కడప విజయదుర్గాదేవి ఆలయ వ్యవస్థాపకుడు సుధా మల్లికార్జునరావు సందర్శించారు. ముందుగా దుర్గమ్మ ఆలయ వ్యవస్థాపకులు, జడ్పిటిసి ఏం. రవి కుమార్ రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం ఆయనకు తీర్థప్రసాదాలను అందజేసి శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా సుధా మల్లికార్జున రావు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం శ్రస్రోత్త బద్ధంగా నిర్మించడం జరిగిందని తెలిపారు. వేంపల్లిలో ఇటువంటి ఆలయం వెలచడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కులాయప్ప, కటిక చంద్రశేఖర్, మాజీ అధ్యక్షులు కొత్తూరు రెడ్డయ్య, వార్డు మెంబర్ ఆంజనేయులు, ఆయనను ఆలయం వద్ద కలిసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్ఎల్వి ప్రసాద్రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీనివాసులురెడ్డి, శివయ్య, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన కాలానికి జీవం పోసే కళా బొమ్మలు



**కడప కార్పొరేషన్ మార్చ్ 22 ప్రభాతవార్త:**
కడప శిల్పారామంలో హస్తకళలు ను ఏర్పాటు చేశామని శిల్పారామంల చైర్పర్సన్ చేరెడ్డి మంజులా రెడ్డి తెలిపారు. ప్రాచీన కాలానికి జీవం పోసే విధంగా ఈ బొమ్మలు ఉన్నాయని, ఈ ప్రదర్శనలను ప్రతి ఒక్కరు తిలకించాలని కోరారు. కడప శిల్పారామంకు ఆదివారం శిల్పారామంల చైర్పర్సన్ చేరెడ్డి మంజులా రెడ్డి సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమంలకు శ్రీకారం చుట్టినారు. అందులో భాగంగా హస్త కళల ప్రదర్శనశాల ప్రారంభించినారు. అనంతరం శిల్పారామం విచ్చేసిన సందర్శకులతో మాట్లాడారు. ఇక్కడ వసతులు ఎలా ఉన్నాయనీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం శిల్పారామం ఉగాది క్యాలెండర్ ను ప్రారంభించినారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి కృష్ణ ప్రసాద్, ఇబ్బంది పాల్గొన్నారు.

## కొండారెడ్డికి ఉగాది పురస్కారం



**మైదుకూరు, మార్చి 22, ప్రభాతవార్త:**
యం.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లీలా మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో మూడు రాష్ట్రాల్లో రక్తదానం పై కృషి చేస్తున్నా నిస్వార్థంగా సమాజానికి సేవలు అందిస్తున్న సేవకులను గుర్తించి " జాతీయ ఉత్తమసేవా సామ్రాట్ ఉగాది సేవా పురస్కారాలు 2026 అవార్డ్ లను అందించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా యం. వి.అర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లీలా మోహన్ కృష్ణ విజయలక్ష్మి దంపతులు మనం ఫౌండేషన్ చైర్మన్ డా.చక్రవర్తి, రామాయణం మహేష్ స్వామి లలిత భరద్వాజ దత్తత పీఠం నెల్లూరు చేతుల "మీదుగా కడప జిల్లా మైదుకూరు పట్టణానికి చెందిన నేస్తం సేవా సంస్థ రక్తదానం చేయిస్తూ రక్తదాతలను ప్రోత్సహిస్తూ చేస్తున్న సేవలను గుర్తించి నేస్తం సేవా సంస్థ సభ్యుడు కోగటం కొండారెడ్డికి "జాతీయ ఉత్తమ సేవా సామ్రాట్ ఉగాది పురస్కారం అవార్డ్ 2026 ", సర్టిఫికెట్ అందించడం జరిగింది. మా నేస్తం సేవా సంస్థ కు సపోర్ట్ చేస్తున్న దాతలకు నేస్తం సేవా సంస్థ సభ్యులకు సమాజ సేవ చేస్తున్న ప్రతి ఒక్క ఎన్జీవో కు ఈ "జాతీయఉత్తమ సేవా సామ్రాట్ పురస్కారం అవార్డ్ 2026 ను అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

## చలివేంద్రం ఏర్పాటు




**రాజంపేట, మార్చి 22 ప్రభాతవార్త**
రాజంపేటలో ఎండలు ఎక్కువ కావడంతో ఆదివారం హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో దాతలు స్థానిక స్టేట్ బ్యాంకు వద్ద ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని అదేవిధంగా ఈ ఏడాది కూడా ప్రారంభించినట్లు సంస్థ వ్యవస్థాపకుడు పలుకూరు వెంకటరమణ తెలిపారు.చల్లని నీరుతో పాటు చల్లని మజ్జిగ కూడా బాటసారులకు అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం మాదిరిగానే 90 రోజుల నుండి 100 రోజుల వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు ఎం. సుబ్బ రాయుడు, పి.రాధాకృష్ణ రెడ్డి, టి .సుబ్బ నరసయ్య, టి .సుబ్బారావు, ఈ.రామ చంద్రయ్య, కె వి చలపతి, బి .వెంకట సుబ్బారావు, ఎల్. శ్రీనివాసులు, ఎస్. నరసింహ, ఎస్వీ సుబ్బ రాజు, సిద్దలింగా రెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు, కె.కృష్ణయ్య, ఎన్. శివరాజు, ఎ.రమణయ్య, సివిసుబ్బన్న, ఏ .ఉమా మహేశ్వర, వై.నందకిశోర్, డి.శంకరయ్య నాయుడు, వేణుగోపాల్ నాయుడు, జె.శివ ప్రసాద్, పి.విశ్వనాథ్, ఎన్.మణి, ఎస్.నీకేతన, ఎన్. నరేష్, సి.రంగ ప్రసాద్, పలుకూరు వెంకట రమణ పాల్గొని బాటసారులకు చల్లని మంచి నీరు మజ్జిగ అందజేశారు.

## అక్రమ గ్యాస్ సిలిండర్ల నిల్వపై దాడులు
# 12 సిలిండర్లు స్వాధీనం



సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే నెల్లూరు రోడ్డులోని వెంకటేశ్వర హోటల్లో మరో 2 సిలిండర్లు పట్టుకున్నారు. మొత్తం 12 గ్యాస్ సిలిండర్లు అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉంచి బ్లాక్ మార్కెట్కు తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీరామనవమి వేడుకలకు ఏర్పాట్లు

**సిద్ధవటం మార్చి 21 ప్రభాతవార్త**
శ్రీరామనవమి వేడుకలకు కూటమి ప్రభుత్వంలో ఘనంగా ఏర్పాట్లు. చేస్తున్నామని హిందువుల మనోభావాలను గౌరవిస్తూ,ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామపంచాయతీల్లో రోడ్లపై ఉన్న స్ట్రీట్ లైట్లు మరమ్మతులు చేపట్టామని రోడ్లమీద ఉన్న చెత్తాచెదరాన్ని జెసిబితో తొలగుతున్నామని గ్రామాన్ని గ్రామంలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగమునిరెడ్డి, సర్పంచ్ లక్ష్మి దేవి, సెక్రటరీ శ్రీనివాసులు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలను ఆనందంగా జరుపుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేశారు. అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారుగత వైసీపీ ప్రభుత్వ కాలంలో జరిగినట్లు హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్యలు లడ్డు కల్తీ వంటి ఘటనలు, మహాపాపాలు, హిందువుల పట్ల నిరక్ష్య వైఖరి వంటివి కూటమీ ప్రభుత్వంలో చోటు చేసుకోవని టీడీపీ నాయకులు తెలిపారు కూటమీ ప్రభుత్వం అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ, మతసామరస్యాన్ని కాపాడడంలో ముందుంటుంది అని తెలిపారు. అదే సమయంలో హిందువుల ఆచారాలను, విశ్వాసాలను గౌరవిస్తూ శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించడం కై అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఉపాధ్యక్షుడు నాగమునిరెడ్డి సర్పంచ్ లక్ష్మిదేవి పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు చిన్నపరెడ్డి సుబ్బరాయుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## సిమెంట్ రోడ్డుకు భూమి పూజ

**బ్రహ్మంగారిమఠం మార్చి 22 ప్రభాతవార్త :**
మండలం లోని సోమిరెడ్డి పల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని సోమిరెడ్డి పల్లె గ్రామంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సహకారంతో మండల టిడిపి అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మరియు సింగిల్ విండో చైర్మన్ సాంబశివారెడ్డి 25 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్కి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పూజ శివయ్య, మేకల సుధాకర్, గంగిరెడ్డి, నాగయ్య, శ్రీను, భాస్కర్, వీరయ్య, భద్రి, శివ, గంగరాజు మరియు అధికారులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



## బూటకపు జాబ్ క్యాలెండర్పై విమర్శలు

**నందలూరు, మార్చి 22 ప్రభాతవార్త :**



నిరుద్యోగ యువతకు ఉద్యోగాల పేరిట బూటకపు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి కూటమి ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పల్లె గ్రీష్మంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, అప్పటివరకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి అందిస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని చెప్పి యువతను ఆశలు కల్పించి, చివరకు అరకొర పోస్టులతో నిరాశకు గురిచేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రకటిస్తున్న ఉద్యోగాల గణాంకాలు నమ్మశక్యం కానివిగా ఉన్నాయని పేర్కొంటూ, 20 నెలల్లో 6,28,347 ఉద్యోగాలు ఇచ్చామని, రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులతో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెబుతున్న ప్రభుత్వం, వాస్తవంగా రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు ఎన్ని, వాటి ద్వారా కల్పించిన ఉద్యోగాలు ఎన్ని అనే విషయాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలిచిందని, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో లక్షలాది ఉద్యోగాలు కల్పించి యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేశామని పేర్కొన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని ఎన్నికల హామీలను అమలు చేసి యువతకు నిజమైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, లేని పక్షంలో నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు వైసీపీ తరపున పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.